క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం ద్రావిడ వేద అధ్యయనం, నివేదన, హారతి, తీర్థ ప్రసాద గోష్టి, నిర్వహించారు. సాయంత్రం ఆరాధన తొళ్లక్కం, అధ్యయన ఉత్సవ ఆరంభ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయకమిటీ చైర్మన్ అంకం సాయి, కౌన్సిలర్ మోటె రజితరాజు, ఈపూరి ముత్యాలు, మెరుగు యతీనందం, కర్నాటి బాలరాజు, చింతకుంట్ల కృష్ణారెడ్డి, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా సోలిపురం రమణ, కన్వీనర్‌గా బి. స్వప్న, సభ్యులుగా చుంచు శిరీష, పంజాల విజయ, కన్నెబోయిన పద్మ, వేముల అనసూర్య, చుంచు సునీత, పబ్బతి ఎల్లమ్మ, జోగు లత, చామకూర అనిత, ఎల్లబోయిన లత, శంకరమ్మ, కావ్య, సంతోష, అనిత ఎన్నికయ్యారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా గంజి నిర్మల ఎన్నికైంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దుర్గయ్య, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ కైరంకొండ అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాస్కర్


దిండు భాస్కర్

చౌటుప్పల్ : భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన దిండు భాస్కర్ నియమిస్తూ గురువారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దిండు భాస్కర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పనిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ మోర్చా నియోజకవర్గ సహ ఇన్‌చార్జ్‌గా భిక్షపతి

చౌటుప్పల్ : బీజేపీ ఎస్సీ మోర్చా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సహ ఇన్‌చార్జ్‌గా మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన ఉబ్బు భిక్షపతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా శంకర్


శంకర్

ఆలేరురూరల్ : బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా గా ఆలేరు మున్సిపాలిటీ 10వ వార్డుకు చెందిన కంతుల శంకర్‌ను నియమిస్తూ గురువారం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటకం రాజు, కటకం వెంకటేష్, మహేష్, రాజు, పగడాల శ్రీనివాస్, రాములు, తోట వెంకటయ్య పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా నర్సింగ్‌రావు

భువనగిరి : బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన మంగునర్సింహాహారావు నియమితులయ్యారు. గురువారం యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహా రావు మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. బీజేపీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బూర్గు మణికంఠగౌడ్ నియామితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా మోర్చా జిల్లా కమిటీ ఎన్నిక..

మహిళా మోర్చా జిల్లా కమిటీని గురువారం జిల్లా అధ్యక్షురాలు మాధురి ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా మొగిరెడ్డి శ్రావణి, ఉపాధ్యక్షురాలిగా కుమ్మరిండ్ల లక్ష్మి, మాధవి, అన్నం శోభ, కార్యదర్శిగా రమ్య ఎన్నికయ్యారు.

మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రావణి

తుర్కపల్లి: బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని రుస్తాపూర్ గ్రామానికి చెందిన మొగిరెడ్డి శ్రావణిని నియమిస్తూ గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురిచంద్ర నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు శత్రునాయక్, లక్ష్మీనారాయణ, సైదులు, రమేశ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా జిన్నారాజ్

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జిన్నారాజును ఎన్నికల అధికారి ఈశ్వర్ పర్యవేక్షణలో ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా జిన్నా శ్రీను, కార్యదర్శిగా కుశంగల ప్రభాకర్, కోశాధికారిగా అనీల్, డైరెక్టర్లుగా జిన్న సుశీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిన్నా నర్సింహ, వల్దాస్‌రాజ్, కాళభైరవ, జిన్నా శ్రీశైలం, బాల్‌రాజ్, చిక్కుడి బాలకృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా పారిశుద్ధ్యం

- ఆలేరు మున్సిపాలిటీలో చెత్త సేకరణ అంతంత మాత్రమే..
- రోడ్లు, వీధుల్లో పేరుకుపోతున్న చెత్తాచెదారం
- విజృంభిస్తున్న దోమలు
- రోగాల పాలవుతున్న స్థానికులు


11వ వార్డులో ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్తాచెదారం


పెద్దవాగులో డంప్ చేసిన చెత్త

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. పారిశుద్య నిర్వహణ సరిగా లేకపోవడంతో మున్సిపాలిటీలోని రోడ్లపై ఎటు చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. రోడ్లు, వీధులు, డ్రెయినేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజలుతున్నాయి. ఎప్పటికప్పుడు చెత్తను తొలిగించి బ్లీచింగ్ చల్లాల్సిన ఉన్నా ఆ ఊసే లేదు. చెత్తను తొలిగించే బాధ్యత తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో రోడ్లన్నీ చెత్తతో నిండిపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

మున్సిపాలిటీలో పరిస్థితి ఇదీ..

ఆలేరు మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా 5530 గృహాలు ఉన్నాయి. రోజుకు 2.4 మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్తను సేకరించాల్సి ఉంటుంది. అయితే ఎప్పటికప్పుడు చెత్తను సేకరించకపోవడంతో స్థానికులు చెత్తను రోడ్లపై పారేస్తున్నారు. వీధుల్లో చెత్తడబ్బాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి నిర్వహణ లేకపోవడంతో వాటిని ఎవరూ వినియోగించడంలేదు. చెత్తను ఆరుబయట వేయకుండా అవగాహన కల్పించడంలో అధికారులు విఫలయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం కాలనీల్లోని ఇళ్లలో చెత్త సేకరణకు కోసం వాహనాలు వెళ్లాల్సి ఉన్నా రోజుల తరబడి చెత్త సేకరణ వాహనాలు రావడం లేదని పలు కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇళ్ల మధ్య, రోడ్లపై చెత్త కుప్పలను రోజుల తరబడి తొలగించకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది జ్వరాల బారిన పడుతున్నామని పలువురు వాపోతున్నారు. పన్నుల వసూళ్లపై శ్రద్ధ చూపే అధికారులు సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తుండడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు చెత్తను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పెద్దవాగులోనే చెత్త డంపింగ్..

ఆలేరు మున్సిపాలిటీలో డంపింగ్‌యార్డు లేకపోవడంతో మున్సిపాలిటీలో సేకరించిన చెత్తను పెద్దవాగులో డంపింగ్ చేస్తున్నారు. డంపింగ్‌యార్డు నిర్మాణం కోసం కోటి రూపాయలు కేటాయించారు. రామసముద్రం వెళ్లేదారిలో 844 సర్వేనంబర్‌లో డంపింగ్‌యార్డు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించి మూడేళ్లు గడుస్తున్న ఇప్పటికీ డంపింగ్ యార్డు పనులు ముందుకు సాగలేదు. దీంతో మున్సిపాలిటీలో సేకరించిన చెత్తను పెద్దవాగులో డంపింగ్ చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



వార్డుల్లో చెత్త పోరుకపోతుంది. దీంతో దోమలు వ్యాపించి జ్వరాల బారిన పడుతున్నాం. కొన్ని వార్డుల్లో చెత్త సేకరణ వాహనాలు రావడం లేదు. ఫాగింగ్, బ్లీచింగ్ చల్లడం లేదు. డ్రెయినేజీలు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నాయి.

– బండెల సుభాష్, ఆలేరు మున్సిపాలిటీ

సమస్య పరిష్కరిస్తాం



ఆరుబయట చెత్తను వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. వీధి వ్యాపారులు రోడ్డుపై చెత్త వేస్తే జరిమానాలు విధిస్తున్నాం. చెత్త సేకరణ వాహనాలను ఉదయం ప్రతి వార్డుకు వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నాం. డంపింగ్ యార్డు నిర్మాణం కోసం పాలకవర్గంతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.

– కె.లక్ష్మి, మున్సిపల్ కమిషనర్

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు


మాట్లాడుతున్న వనం రాజు

భువనగిరిటౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాద, మతోన్మాద రాజకీయాలు చేస్తున్న పార్టీలను ఓడించాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే విధంగా పాలన సాగుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడు బుర్ర అనిల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శివకుమార్, లావుడియా రాజు, వేముల నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు గంగాదేవి సాయి, వివిధ మండల అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్, వేముల జ్యోతిబసు, బుగ్గ ఉదయ్, ఉదయ్, ఎండి సేహాల్ దీరావత్ జగన్, రుద్రగోని మధు, గట్టు నరేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే ఉపేక్షించం

వలిగొండ : అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అసిస్టెంట్ డైరెక్టర్ రాజారాం అన్నారు. మండలంలోని వెలువర్తిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చెవ్వ వెంకటేశం అవినీతికి పాల్పిడినట్లు సంఘం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం గ్రామంలోని సహకార సంఘం ఆవరణలో విచారణ నిర్వహించారు. సంఘం లావాదేవీల పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో అవినీతి జరిగినట్లు రుజువైతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ నర్సింగరావు, రవి నాయక్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, కలువల లింగస్వామి, నిమ్మల శేఖర్, గుర్రాల రాములు, చెవ్వ మధు, మారబోయిన పరుశురాం, మారబోయిన అంజయ్య, మారబోయిన జనార్దన్, చెవ్వ పవన్, నిమ్మల ప్రసాద్, చెవ్వ నాగరాజు, ఇటబోయిన మల్లేష్, నిమ్మల నవీన్, ముదిరాజు కుల సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

మోత్కూరు : పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. ఒక్కో గ్రామ పంచాయతీలో నాలుగు నెలల నుంచి ఆరు నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వచ్చే అరకొర వేతనం నెలల కొద్ది రాకపోవడంతో పూట గడవక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను అర్హతను బట్టి కార్యదర్శులుగా, సహాయ కార్యదర్శులుగా నియమించి బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం మండల నాయకులు పానుగుల్ల రమేష్, పిట్టల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


యాదగిరిగుట్ట రూరల్ : పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్


రాజాపేట : ప్రతిజ్ఞ చేస్తున్న బాలింతలు, గర్భిణులు, అంగన్‌వాడీ టీచర్లు

రాజాపేట : పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని వెలుగు ఏపీఎం నర్సింహ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణ అన్నారు. గురువారం మండలంలోని నెమిల, పిట్టలగూడెం, రేణికుంట, రాజాపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా బాలింతలు, గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లలోని పెరటిలో ఎలాంటి రసాయణ ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతో కూరగాయలు, ఆకుకూరలు పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, పార్వతి, భారతి, చంద్రకళ, భవిత కోఆర్డినేటర్ సంధ్యారాణి, వెలుగు సీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని గౌరాయపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమాన్నిగురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు, కౌమార దశలో ఉన్న బాలికలకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆడపిల్లలను చదవనిద్దాం.. ఎదగనిద్దాం

తుర్కపల్లి: ఆడపిల్లలను చదవనిద్దాం..ఎదగనిద్దామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయరాణి, జిల్లా మహిళా సాధికరత కేంద్రం అధికారులు భార్గవి, మనిషా అన్నారు. జిల్లా శిశు, వయోవృద్ధుల వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని తిర్మాలపూర్ గ్రామంలోని అంగన్వాడీ 2 సెంటర్‌లో బేటీ పడావో – బేటి బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లులలకు, బాలింతలకు, చీరలు, పుట్టిన ఆడబిడ్డలకు డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరే అనిత, తునికి సునీత, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సమావేశం


వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో గురువారం వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆట, పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధనలో వెనుకడుగు వేయొద్దన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రావణి, ప్రిన్సిపల్ మహేందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ

తుర్కపల్లి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో గల పల్లె దవఖానాను ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పల్లె దవఖానలో విధులు నిర్వర్తించాల్సిన వైద్యుడు మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో విధులు నిర్వహించడంతో పల్లె దవాఖానాకు వచ్చిన రోగులకు వైద్య సేవలందడం లేదన్నారు. విధులకు హాజరు కాకున్న రిజిస్టర్‌లో సంతకాలు పెడుతున్న వైద్యుడిపై డీఎంహెచ్ఓ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రుచిరా, డాక్టర్ రాహుల్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

మోటకొండూర్: అక్రమ కేసులతో ప్రజాఉద్యమాలను ఆపలేరని పలువురు అఖిలపక్ష నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అఖిల పక్ష నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వంగపల్లి జాతీయ రహదారిపై అండర్‌పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమంలో గత ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని ఆరోపించారు. నేడు కోర్టు అక్రమ కేసులను కొట్టివేస్తు తీర్పు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పీసరి తిరుమలరెడ్డి, బొలగాని జయరాములు, వంగపల్లి మహేందర్, బొలగాని సత్యనారాయణ, బొట్ల నర్సింహ, భూమండ్ల శ్రీనివాస్, వంగపల్లి ఉప్పలయ్య, వంగపల్లి నర్సింహ, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, దొంతిరి భరత్, బొబ్బల పాండు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి పొందాలి


కత్తెరలు పంపిణీ చేస్తున్న కల్లూరి సైదమ్మ

రామన్నపేట : మహిళలు స్వయం ఉపాధి పొందాలని సింగిల్‌విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మనగేష్ అన్నారు. మండలంలోని పల్లివాడ గ్రామంలో న్యాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న మహిళలకు కత్తెరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు కల్లూరి నగేష్, గ్రామశాఖ కార్యదర్శి పావిరాల మత్స్యగిరి, బైకాని నర్మద, నర్సింహ, జనపాల లక్ష్మన్, గట్టు నర్సింహ, శిక్షకులు నాంపల్లి ఉమారాణి, కల్లూరి మాధవి, మల్లెపాక వసంత, శ్రీలక్ష్మి, నిఖిత, పూజ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి


చౌటుప్పల్ : నూతన బూత్ అధ్యక్షులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు


వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న బోళ్ల సుదర్శన్

చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు మెంబర్ రమనగోని శంకర్ అన్నారు. పట్టణంలో పలు బూత్ కమిటీలను గురువారం ఎన్నుకున్నారు. 37వ బూత్ అధ్యక్షుడిగా గజం ఆనంద్, 39వ బూత్ అధ్యక్షుడిగా గుండ్ల శివను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ముగిసే వరకు కార్యకర్తలు పార్టీకోసం పూర్తి సమయం కేటాయించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ప్రజల వద్దకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి ప్రతి అంశాన్ని క్లుప్తంగా వివరించి ఓట్లు అభ్యర్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, అమృతం దశరథ, మారగోని గణేష్, కరుణాకర్‌రెడ్డి, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, అవిరేను ధనుంజయ్య, పాలకూర్ల మహేష్, బుడ్డ సురేష్, ఇటికాల దామోధర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

వలిగొండ : బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులుగా డోగిపర్తి సంతోష్, దయ్యాల వెంకటేష్, దయాకర్, కొమురెల్లి, మత్స్యగిరి, పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా మారోజు అనిల్ కుమార్, లింగ స్వామిని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమష్టిగా పనిచేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీఎన్ రెడ్డి, బందారపు లింగ స్వామి, కొప్పుల యాదిరెడ్డి, రాచకొండ కృష్ణ, కసతాల అశోక్ రెడ్డి, శ్రీలోజు శ్రీరాములు, బచ్చు శ్రీనివాస్, బర్ల మల్లేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత


అడ్డగూడూరు : ఆర్థికసాయం అందజేస్తున్న యూత్ సభ్యులు

వలిగొండ : మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన వల్లమల పెద్ద నర్సింహ మృతి చెందాడు. కుంభం ప్రేమలత శ్రీనివాస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సమకూర్చిన రూ. 5 వేల ఆర్థికసాయాన్ని గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పీసరి వెంకట్ రెడ్డి, కొంత ఎల్లగౌడ్ , భిక్షపతి ,చిన్నం స్వామి , కందాటి సోమిరెడ్డి , అరూరు నరసింహ ,వెంకటయ్య, అంజయ్య ,చాంద్ పాషా ,లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని డి.రేపాక గ్రామానికి చెందిన సూరారం ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కృషి యూత్ క్లబ్ వ్యవస్థాపక సభ్యుడు ముక్కాముల లింగమల్లు గురువారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతురాలి కుటుంబానికి రూ.13 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు గొలుసుల నరేష్, కోశాధికారి మోక్కాముల ప్రశాంత్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మతోన్మాదంపై కలిసికట్టుగా పోరాడాలి

వలిగొండ : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా నాట్యమండలి కళాకారులంతా కలిసికట్టుగా మతోన్మాదంపై పోరాడాలని ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సిర్పంగి శ్రీరాములు అన్నారు.గురువారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మతోన్మాదం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజా కళలు అంతరించిపోయి కళా కారులు జీవన విధానం మరుగునపడున్నా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, కొమ్ము స్వామి, సిర్పంగి స్వామి, లింగం గౌడ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నోట్‌బుక్స్ పంపిణీ

భువనగిరి : పట్టణంలోని తాతానగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉదిత ఒకేషనల్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో యాక్ట్ ఆఫ్ కిండ్‌నెస్ ప్రొగ్రాంలో భాగంగా బాష్ బ్రిడ్జి స్కిల్ ఇండియా సహకారంతో నోట్ బుక్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాష్ బ్రిడ్జి స్కీల్ డెవలప్‌మెంట్ కో ఆర్డీనేటర్ చేగూరి రమణ, పాశం అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో పునర్నిర్మిస్తున్న శివాలయానికి గురువారం పలువురు విరాళాలు అందజేశారు. గ్రామానికి చెందిన కూచుబట్ల నారాయణ భారతమ్మ దంపతులు రూ. లక్ష , పల్లా మాధవరెడ్డిఅనూష దంపతులు రూ.10 వేలు, సంగి నరేందర్, నవనీతలు రూ.21 వేలు, కూచుపట్ల సత్యనారాయణరెడ్డిరేణుక దంపతులు రూ.20 వేల విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు దాచ ప్రసాద్, సంగి వేణుగోపాల్, బాలకృష్ణ, రామచంద్రయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

సంస్థాన్ సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మర్రిబావితండాలోని మిషన్ భగీరథ నీటి ట్యాంకు సమస్యను పరిష్కరించాలని కోరుతూ తండావాసులు గురువారం హైదారా బాద్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మోగవత్ రాజు, ధర్మనాయక్, శ్రీను, సేవా, శ్రీధర్, రాజేందర్ ఉన్నారు.

ఇసుక లారీ పట్టివేత

వలిగొండ : మండలంలోని గోకారం గ్రామ మూసీ పరివాహక ప్రాంతం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మోత్కూరు : మున్సిపాలిటీలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నేవూరి మహిపాల్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మహిపాల్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగేందర్, బీసు శ్రీకాంత్, సత్యనారాయణ, కౌన్సిలర్లు మలిపెద్ది రజిత, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, అన్‌రెడ్డి సంజీవరెడ్డి, మొగుళ్ల వెంకట్ రెడ్డి, మలిపెద్ది శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని జానకీపురం గ్రామానికి చెందిన బోనాల లక్ష్మి ఇటీవల మృతి చెందింది. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కమార్‌రెడ్డి బోనాల గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెర్రి బాలమ్మ, సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల నిరంజన్ రెడ్డి, యుగంధర్, మహేందర్, సమ్మయ్య, సమ్మయ్య, నగేష్, సతీష్, మెర్రి శ్రీనివాస్, రవి, నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

రామన్నపేట : మండలంలోని జనంపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ గంగాభవాని లింగమంతుల దేవతల కల్యాణ మహోత్సవ వేడుకలను గురువారం కనులపండువగా నిర్వహించారు. వేడుకల్లో కాంగ్రెస్ రాష్ట్రనాయకుడు దైద రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన వెంట డీసీసీ కార్యదర్శి మాద లింగస్వామి, లింగారెడ్డి, మాజీసర్పంచ్ సంగిశెట్టి సుదర్శన్, పద్మావెంకన్న, రేఖ నర్సింహ, సైదులు, నాగేష్, భిక్షం, మల్లేష్, సైదులు, పాండు, యాదయ్య ఉన్నారు.

చేనేత రుణాలు మాఫీ చేయాలి

సంస్థాన్ నారాయణపురం: బ్యాంకులో చేనత కార్మికులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని పద్మశాలీ చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుపల్లి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేనేత చేయూత పథకంలో రూ.2వేలు పొదుపు జమ చేస్తే రూ.4వేలు ప్రభుత్వం ఇచ్చేదన్నారు. కానీ ప్రస్తుతం ఈ పథకం అమలు చేయడం లేదన్నారు. సమావేశంలో నాయకులు సింగం కృష్ణ, విడం సాయి, కృష్ణబాబు, అంజయ్య, భాస్కర్, వెంకటేశం, అశోక్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం

మోత్కూరు : మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన గుర్రం కవితా లక్ష్మీనర్సింహ రెడ్డిని గురువారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మలిపెద్ది రజిత, సుజాత, కోఆప్షన్ మెంబర్ పోలినేని ఆనందమ్మ పాల్గొన్నారు.

పాటిమట్ల స్టేజీ వద్ద బస్సులు ఆపాలని రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న పాటిమట్ల గ్రామస్తులు

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామ బస్ స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు గురువార రాస్తారోకో నిర్వహించారు. గ్రామ బస్ స్టేజీ వద్ద బస్సులు ఆపకపోవడంతో మహిళలు, వృద్ధులు, గర్భిణులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని రకాల బస్సులను పాటిమట్ల ఎక్స్ రోడ్డు వద్ద ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, గ్రామస్తులు గనగాని రాజేష్, కృష్ణ, సంజీవరెడ్డి, చిరుమర్తి నవీన్, సైదులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాగరిగారి ప్రీతమ్‌ను కలిసిన నాయకులు

యాదగిరిగుట్ట: ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన నాగరిగారి ప్రీతమ్‌ను గురువారం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోపి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బూడిద భాస్కర్‌లు తదితరులు కలిశారు. ఈ సందర్భంగా నూతన ఆయనకు స్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల నాయకులు సుంచు వినోద్, పరశురాం, జేరిపోతుల చంద్రయ్య, జహంగీర్, కరుణాకర్, రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.